సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 20 జూన్ 2024
పేజీలు : 9

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేయండి

★ స్పీకర్ ప్రసాద్‌ను కలిసిన నూతన చైర్మన్ అంజయ్య



కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19): కోటపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ను నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ జి అంజయ్య వేడుకున్నారు. కోటపల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా అంజయ్య వైస్ చైర్మన్గా నారాయణరెడ్డిలు బాధ్యతలు చేపట్టబోతున్న విషయమై బుధవారం వికారాబాద్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి లతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మాజీ మత్స్య శాఖ చైర్మన్ బందయ్య, ఉప సర్పంచ్ రియాజ్, నాయకులు అక్బర్, రమేష్ రాథోడ్,కిష్టయ్య, చిత్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

# కడ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేర్‌న్యూస్ (జూన్ 19): కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్అండ్‌బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో నిర్మించే అతిథి గృహమునకు సంబంధించి నమూనాను రూపొందించి టెండర్లకు పిలవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని తాండూర్ ఆర్డీవో కు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**మేయర్ లతా ప్రేమ్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస్‌నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో అక్రమంగా రోడ్డుకు అడ్డుగా నిర్మించిన ప్రహారీగోడను తొలగించాలని మేయర్‌ను స్థానికులు కోరడంతో బుధవారం ఆ నిర్మాణాన్ని కూల్చివేయించారు. అంతే కాకుండా 18 వ వార్డులో అభం కన్‌స్ట్రక్షన్ సంస్థ వారు అనుమతులు లేకుండా రెడిమిక్స్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో చేపట్టే అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అక్రమ నిర్మాణాల విషయాన్ని తన దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిపై అధికారికంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు ఆగేనా....రహదారులు మారేనా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో మురుగు సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు. రోడ్లపై మురుగు పారుతూ గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా మారింది. మరోపక్క కొత్త రోడ్లు వేసిన వాటిపై కూడా డ్రైనేజీ మురుగు పారుతుండడంతో రోడ్లు వేసిన ఫలితం లేకుండా పోయిందంట్టున్నారు జల్ పల్లి ప్రజలు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీ, కొత్తపేట్, నబిల్ కాలనీ ప్రధాన రహదారిలో మురుగు నీరు పారుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓ ప్రక్క జల్ పల్లి మున్సిపాలిటి అధికారులు ప్రజా ప్రతినిధులు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రకటిస్తున్నా.అందుకు నిదర్శనంగా మున్సిపాలిటి పరిధిలో ఎక్కడ చూసిన రోడ్డుపై మురుగు నీరు పారుతుంది.కొత్తపేట్,నబిల్ కాలనీ గేట్ నుంచి జామేతుల్ ము?ల్లిహత్ స్కూల్ వద్ద గత రెండు సంవత్సరాలు గా డ్రైనేజీ మురుగు సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవతున్నారు. జల్ పల్లి గ్రామం 16వ వార్డు, శ్రీరామ కాలనీలో 20వ వార్డు ప్రధాన రహదారిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపై మురుగునీరు పారుతుంది. దీంతో స్థానిక ప్రజలు మలేరియా,డెంగ్యూ లాంటి రోగాల బారిన పడుతున్నారు.స్థానికులు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కనీస మరమ్మత్తులు కూడా చేయని పరిస్థితిలో అధికారులు ఉన్నారంటున్నారు. అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ సిబ్బంది మాత్రం అధికారుల మాటను లెక్కచేయకుండా కాసులు ఉన్నచోటే పనులు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జల్ పల్లి మున్సిపాలిటి అధికారులు ప్రజా ప్రతినిధులు ఏదైనా ఘటన జరిగినప్పుడే వచ్చి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నారే తప్ప పనులు చేయడం లేదంటున్నారు స్థానిక ప్రజలు.రాత్రి సమయంలో అంధకారంలో ఉండటంతో ప్రజలు మురుగు నీటిలో పడి ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోని మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని జల్ పల్లి ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు.



## ఈసి వాగుపై చెత్త విచ్చల విడిగా పారబోత - దుర్వాసన రావడంతో ప్రజలకు ఇబ్బందులు



షాబాద్ మేజర్ న్యూస్ : షాబాద్ మండలంలోని చాలా గ్రామాలలో గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలలోని డంపింగ్ యార్డ్ ను వినియోగించుకోక గ్రామ పరిసర ,విశాలమైన ప్రాంతాలలో విచ్చల విడిగా చెత్తను పరబోయడం చేస్తున్నారు. రాష్ట్రా ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే ఉద్దేశంతో డంపింగ్ యార్డ్ లను నిర్మిస్తే అధికారులు మాత్రం తమకు సంబంధించినవి కావు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి రైతులకు ఉపయోగపడే కంపోస్టు ఎరువు తయారు చేయాలనే ఉద్దేశంతో డంపింగ్ యార్డ్ లను నిర్మిస్తే అధికారుల తీరు ఇది.వీటి నిర్మాణానికి అవసరమైన ఖర్చు ఇతర అవసరాలు వినియోగించిన ప్రజలకు లేదా రైతులకు మేలు జరిగేదేమో.నాగర్ గూడ గ్రామంలో ఈసి వాగు ఒడ్డున పరబోసిన ఈ చెత్త చెదారాన్ని కాల్చి వేయడంతో గాలి కలుషితం అవడమే కాక,చుట్టూ ప్రక్కల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.ఈ వ్యర్థాలు భూమిలో ఇంకి నీటి కాలుష్యానికి సైతం కారణం అయ్యే అవకాశం వుండకపోలేదు.ఈ కాల్చిన వ్యర్థాలు భూమిలోకి, వాగులో కలిసి వెళ్తాయి.ఈ వాగు నేరుగా హిమాయత్ నగర్ లో కలుస్తుంది.ఈ వాగు ఆధారంగా వ్యవసాయం చేస్తున్న రైతన్నలు ఎందరో వున్నారు.మండలంలోని కొన్ని గ్రామాలలో గుంటలలో లేదా నిర్మానుష్య ప్రదేశంలో చెత్తను వేసి వదిలేస్తున్నారు దీని వల్ల ప్రజలకు దుర్వాసన రావడం వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు,అనారోగ్యాలకు గురవుతున్నారు.మరి కొన్ని గ్రామాలలో కాల్చడం వల్ల వాయు కాలుష్యము పెరిగిపోతుంది,పొగ ప్రజలకు ఇబ్బందులను కలిగిసస్తుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.మరి అధికారులు కాపాడతారో,తమకు సంబంధం లేదని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తారో చూడాలి.



## రుద్రరం క్రీడా ప్రాంగణం మందుబాబుల అడ్డ





షాబాద్ మేజర్ న్యూస్ : షాబాద్ మండలంలోని రుద్రరాం గ్రామంలో క్రీడా ప్రాంగణం మందుబాబుల అడ్డ గా మారింది.వివరాల్లోకి వెళ్తే రాష్ట్రంలో క్రీడలను,క్రీడాకారులను వెలికి తీయడానికి నిర్మించిన క్రీడా ప్రాంగణం లో మందు బాబులు రాత్రి సమయంలో మద్యం సేవించి చిందర వందరగా మందు బాటిళ్లను పడేసారు.అక్కడ కాపలాదారు కూడా లేదు.గ్రామ పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదు.ఇది ఇలాగే కొనసాగితే రేపటి తరంవాసులు కూడా ఇదే విధంగా ప్రవర్తిస్తారు ఇందులో ఎలాంటి సందేహంలేదు.ప్రభుత్వ అధికారులు,గ్రామ పంచాయితీ అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 19): ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద బుధవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆలిండియా కాంగ్రెస్‌కమిటి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు ఆమనగల్లు పట్టణకేంద్రానికి చేరుకొని రాహుల్‌గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీలకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నాయకత్వం ఈ దేశానికి ఎంతో అవసరమన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే దేశంలో నిరుద్యోగం, పేదరికం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండ్లి రాములు, కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, విజయ్, ఖలీల్, ఖాదర్, ధనుంజయ, ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, మల్లయ్య, వెంకటేష్, రజాక్, కరీం, యాదయ్య,పులికంటి మైసయ్య, ఫరీద్, శేఖర్‌గౌడ్, రఫీ, మహేష్, సురేష్, రామకృష్ణ, శ్రీను, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలకు నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరి

### – ఆమనగల్లు సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ పరీక్షిత్ నరేంద్ర



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 19): చిన్నారుల్లో రక్తహీనతను నివారించి ఆరోగ్య ఎదుగుదలకు దోహదం చేసే నులిపురుగు నివారణ మాత్రల పంపిణి కార్యక్రమాన్ని గురువారం ఆమనగల్లు పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఆమనగల్లు కమ్యూనిటి హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఒక యేడాది నుండి 19యేండ్ల వయసుగల పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు ఆమనగల్లు పట్టణంలోని సిహెచ్‌సిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర మాట్లాడుతూ ఆమనగల్లు మండల పరిధిలోగల 52 పాఠశాలలు, 42 అంగన్వాడీ కేంద్రాలు, 2కళాశాలలో నులిపురుగు నివారణ కేంద్రాలను ఏర్పాటుచేసి మండల వ్యాప్తంగా 52 వైద్యఆరోగ్య శిక్షణ టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆమనగల్లు మండల పరిధిలోగల 10వేల 661 మంది బాల బాలికలు యేడాది నుంచి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు ఉన్నట్లు, వారందరికి ఈనెల 20న జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, స్థానిక మండల పరిషత్ ఎదురుగా గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. మాత్రల పంపిణీ సమయంలో అందుబాటులో లేనివారికి ఈనెల 27న నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా సద్వినీయోగం చేసుకొని తమ చిన్నారులకు విధిగా నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని డాక్టర్ పరీక్షిత్‌నరేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర కోరారు.

## బిజెవైఎం పార్లమెంట్ కో కన్వీనర్‌గా రవిరాథోడ్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 19): ఆమనగల్లు మండలం నుచ్చు గుట్ట తాండకు చెందిన రవిరాథోడ్ భారతీయ జనతా యువ మోర్చా నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోకన్వీనర్‌గా నియ మితుల య్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు యాదేశ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. రవిరాథోడ్ గతంలో బిజెపి కార్యకర్త స్థాయి నుండి కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి మీడియా కన్వీనర్‌గా మూడు పర్యాయాలు అందించిన సేవలను గుర్తించి బిజెవైఎం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో-కన్వీనర్‌గా అవకాశం కల్పించినట్లు చెప్పారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి బిజెవైఎం బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని రవిరాథోడ్ పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన బిజెపి, బిజెవైఎం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.

## నేటి నుండి మండల పరిషత్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 19): ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి దరకాస్తులు స్వీకరించనున్నట్లు పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ సహాయఇంజనీర్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన గ్యారెంటీ పథకాలకు దరకాస్తులు చేసుకున్నప్పటికి పథకాలు అందనివారు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు గతంలో ప్రజాపాలనకు చేసుకున్న దరకాస్తు రశీదు జిరాక్స్ ప్రతిని జతచేయాలని ఆయన సూచించారు. ఈమేరకు బుధవారం పిఆర్ ఏఈ కృష్ణయ్య ప్రజాపలన దరకాస్తుల స్వీకరణ గురించి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆమనగల్లు నూతన ఎంపిడిఓగా కుసుమ మాధురి

### ★స్వాగతం పలికి సత్కరించిన ఎంపిపి, మండల పరిషత్ ఉద్యోగులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 19):ఆమనగల్లు మండల పరిషత్ నూతన ఎంపిడిఓగా బుధవారం కుసుమ మాధురి బాధ్యతలు చేపట్టారు. గతంలో సెర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేసిన ఈమె బదిలీపై ఆమనగల్లు మండలపరిషత్‌కు వచ్చారు. ఈసందర్భంగా నూతన ఎంపిడిఓ కుసుమ మాధురికి ఎంపిపి అనితవిజయ్, మండల పరిషత్ ఉద్యోగులు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంపిడిఓ కుసుమ మాధురి మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరయ్యే సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ఉద్యోగులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీలత, పంచాయతిరాజ్ ఏ.ఇ కృష్ణయ్య, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది కుమార్, ప్రసన్నలత,నర్సింహ్మా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యానికి ఒక మాత్ర

- నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం
- మాత్రల పంపిణీకి ఏర్పాట్లు... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రఘు నాథ స్వామి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,19): కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వారి శారీరక, మానసిక ఎదుగులపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈ నేపథ్యంలో నులి పురుగులను నిర్మూలించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. నేడు జూన్ 20న, జాతీయ నులి పురుగుల నివారణ దినంగా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని కీసర,మల్కాజిగిరి రెవెన్యూ డివిసన్ ల పరిధిలోని 15 మండలాల్లో 1 నుంచి 19 సంవత్సరాలలోపు ఉండే చిన్నారులు, యువతకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో ఉండే విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తారు.జూన్ 20న తీసుకోనివారికి జూన్ 27న మాప్‌అప్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి మాత్రలు అందజేస్తారు. నులి పురుగుల నివారణకు మాత్రల పంపిణీపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మాత్రలు, ప్రచార సామగ్రిని ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు అందజేశారు.

**నులి పురుగులు వ్యాపించే విధానంః**

.నులి పురుగులు అనేవి మనిషి ప్రేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధిచెందే పరాన్న జీవులు. పిల్లలు ఆరు బయట చెప్పులు వేసుకోకుండా ఆడుకోవడం, చేతులు కడుక్కోకుండా తినడం, బహిరంగ మలవిసర్జన చేయడం, అపరిశుభ్ర పరిసరాల వల్ల నులిపురుగులు పిల్లల్లోకి ప్రవేశిస్తాయి. పిల్లల్లో సాధారణంగా ఏలిక పాములు, నులి పురుగులు, కొంకి పురుగులు కనపడుతాయి. వీటినే మనం వాడుక భాషలో నట్టలు అని కూడా అంటాం.

**నులి పురుగుల సంక్రమణం వల్ల కనిపించే లక్షణాలు, వాటి ప్రభావం**

పిల్లల్లో నులి పురుగులు ప్రవేశించిన తరువాత రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు కనబడుతాయి. పిల్లల్లో ఇవి తక్కువగా ఉంటే సాధారణంగా వ్యాధి లక్షణాలు కనిపించవు. నులి పురుగుల సంక్రమణ తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటే అన్ని ఎక్కువ వ్యాధి లక్షణాలు కనబడుతాయి. శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా కనిపిస్తారు.

**వ్యాప్తిని అరికట్టడం ఇలా..**

నులి పురుగుల వ్యాప్తికి కొన్ని జాగ్రతలు తీసుకుంటే సరిపోతుంది. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా మరుగుదొడ్డినే ఉపయోగించాలి. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత(మల విసర్జన తరువాత) చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. కాలికి పాదరక్షలను ధరించాలి. వేలి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలి. ఎప్పుడూ పరిశుభ్రమైన నీటినే తాగాలి. తినే ఆహార పదార్థాలపై క్రిములు వాలకుండా ఏదైనా కప్పి ఉంచాలి. పండ్లను తినేముందు, కూరగాయలను వండే ముందు శుభ్రమైన నీటితో కడగాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సాధ్యమైనంత వరకు నులి పురుగుల వ్యాప్తిని, సంక్రమణాన్ని అరికట్టవచ్చు.

**నిర్మూలన వల్ల కలిగే ప్రయోజనాలుః**

నులి పురుగుల నిర్మూలనతో పిల్లల్లో రక్త హీనతను నియంత్రిస్తుంది. పోషకాహార ఉపయోగాన్ని మెరుగుపరుస్తుంది. పిల్లల్లో ఏకాగ్రత పెరిగి నేర్చుకోగల సామర్థ్యం కలుగుతుంది. ఫలితంగా పిల్లలు పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా వెళ్తారు. యువకుల్లో పని సామర్థ్యాన్ని పెంచుతుంది. సంక్రమణ క్రమాన్ని తుంచేసి సమాజంలో నులి పురుగుల వ్యాప్తిని నిరోధిస్తుంది.మేడ్చల్ జిల్లాలో 8.70 లక్షల మందికి మాత్రలు ఇవ్వాలన్నది లక్ష్యం నులి పురుగుల నివారణకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 15 మండలాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి 8,70,650 లక్షల మంది పిల్లలు, యువతను గుర్తించారు. 1 నుంచి 2 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారికి సగం మాత్ర, రెండేండ్ల పైబడిన వారు ఒక మాత్ర తీసుకోవాలి. ఇది నమిలి మింగాలి. నమిలి మింగితే ప్రయోజనంగా ఉంటుంది. తిన్న అరగంట తరువాత మాత్రను తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు తీసుకోరాదు. మామూలు జ్వరం, జలుబు ఉన్నవారు తీసుకోవచ్చు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన తరువాత ఎంత మంది పిల్లలకు పంపిణీ చేశామో వాటిని నమోదు చేసేందుకు ప్రత్యేక ఫార్మాట్లను అందజేసింది.

**అందరూ మాత్రలు తీసుకోవాలి:**

**డాక్టర్: టి.రఘు నాథ స్వామి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి**



జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. దీనినందరూ విజయవంతం చేయాలి. 1 నుంచి 19 ఏండ్లలోపు ఉన్నవారు తప్పక మాత్ర వేసుకోవాలి. మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నులి పురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుల ఉండదు. పిల్లల్లో నులిపురుగుల వ్యాప్తిని నిరోధించడానికి తల్లిదండ్రులు సహకరించాలి. మాత్రలు అందరూ తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి.ఈరోజు 20న ఎవరైనా తీసుకోకుంటే వారికి ఇదే నెల 27న, సిబ్బంది ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తారు.

# కాగ్నా వాగు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి, తల్లి

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 19)ః మండలం పరిధిలోని కాగ్నా వాగు దగ్గర తాండూరు కొడంగల్ రహదారిలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తల్లి కూతురు ఇద్దరు మృతి చెందగా ఇద్దరుకి గాయాలు అయ్యాయి. బంటారాం మండలం సాల్బతపూర్ గ్రామానికి చెందిన యాలాల ఆధార్ కేంద్రనికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో నర్సిములు, భార్య అనిత కొడుకు దేవన్ష్,18 నెల చిన్నారి దీపిక తాండూర్ నుంచి అతివేగంతో దూసుకొచ్చిన లారీ వారి బైక్‌ను ఢీకొట్టడంతో తల్లితో పాటు పసికందు అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రులను తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న యాలాలు ఎస్ఐ విఠల్ రెడ్డి తర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ప్రజలు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు

## ప్రజా పాలన కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ అనిత రవి గౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 19)ః తాండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యాలయాన్ని ఎంపిపి అనిత రవి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు పాలన సులభం కావాలని సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీ ఓ రతన్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆరోగ్య సేవల తనిఖీకి

- ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి
- అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అభిషేక్‌అగస్త్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 19)ః జిల్లాలో అల్ట్రాసౌండ్ సెంటర్లు, జెనెటిక్ కౌన్సలింగ్ సెంటర్లు, జెనెటిక్ లేబొరేటరీలు, ఇమేజింగ్ సెంటర్ల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న సంస్థల ఆమోదం కోసం పి.సి అండ్ పి.ఎన్.డి.టి పై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అథారిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాలను పర్యవేక్షించడానికి, తనిఖీ చేయడానికి టీమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పి.సి – పి.ఎన్.డి.టి చట్టాన్ని సమర్థవంతమైన అమలు చేయటాని కి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మహేష్, ఎన్జీవో సభ్యులు కుమార్,కృప తదితరులు పాల్గొన్నారు.

# ఘణపూర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మహేష్ గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న బద్దం గోపాల్ రెడ్డి.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 19) : ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ పవర్ గ్రిడ్ సమీపంలోని మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి వ్యక్తి గత కార్యలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ పాల్గొని కెక్ కట్‌చేసి జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, వేములు పరమేష్ గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేముల గోవర్ధన్ గౌడ్, నాయకులు వేముల శంకర్ గౌడ్, బోనకూర్తి శ్రీనివాస్, తాటికొండ మల్లేష్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 21న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం.వై.నిర్మల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 19)ః మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో, ఈ నెల 21న, ఉదయం 11గంటలకు (ఎస్.9లో) జాబ్ మేలా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధికారిణి ఎం.వై.నిర్మల తెలిపారు. ఈ జాబ్ మేళాలో జీయో ఫైబర్ హైదరాబాద్ ఇంజినీర్, జియో ఫైబర్ కంపెనీలు పాల్గొననున్నాయి. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, అర్హ తలున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. నెల సరి వేతనం రూ.14 వేల నుంచి రూ.15 వేల వరకు చెల్లిస్తారని, అర్హత ఆసక్తి గల యువతి యువకులు లిలిలి.నితిఇ.ఐనీల.తిని పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ జాబ్ మేళాలో కంపెనీ హెచ్.ఆర్. ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ తీసుకుంటారని నిర్మలవెల్లడించారు. అదనపు సమాచారం కోసం 7386809422కు సంప్రదించ వచ్చు.

# మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం సరికాదు

▶▶ అందెల శ్రీరాములు యాదవ్ ▶▶ కాంగ్రెస్ పార్టీ కుట్రలకు పాల్పడుతుంది ▶▶ ఆరు గ్యారంటీల పై దృష్టి పెట్టండి ▶▶ తూళ్ల వీరేందర్ గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 19): నగర శివారులోని 27 మున్సిపాలిటీలను కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేడం సరైనదికాదని,విలీనం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం సిద్దంగా ఉన్నామని బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, తూళ్ల వీరేందర్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.....తుక్కుగూడ మున్సిపాలిటీ, మీర్‌పేట్ ,బడంగ్‌పేట్ కార్పోరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం బీజేపీ పార్టీ తరపునవ్యతిరేకిస్తున్నామని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీని ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తికాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని ఆలోచిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం విఫలమైనందున విలీనం పేరుతో పబ్బంగడుపుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఏడు నెలలు పూర్తి కావస్తున్న అధివృద్ధి పై దృష్టి సారించడంలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని అన్నారు. తుక్కగూడ మున్సిపాలిటీ ప్రజలు కట్టిన పన్నులతోనే అధివృద్ధి జరగిందని ,రాష్ట్ర ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలకు వచ్చిన నిధులతో అభివృద్ధి జరగాలేదని తెలిపారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పోరేషన్లను ,తుక్కుగూడ మున్సిపాలిటీని రాజేంద్ర నగర్ జోన్లు కలపడం వల్ల వీటికి పూర్తిగా అన్యాయం జరుగుతందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే విలీనం పై నోరు మెదపడం లేదని విమర్శించారు.రాజేంద్ర నగర్ జోన్లులో కలపడా పార్టీలకతీతంగా అందరం కలసి అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్‌గౌడ్, బోద యాదగిరిరెడ్డి, బాకీ విలాస్, రాజమోని రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు దేవేందర్‌రెడ్డి, కొప్పుల శివయ్యగౌడ్, జపాల సుధాకర్,కాటం భాస్కర్‌గౌడ్,వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్‌కు దిక్సూచి చూపే నాయకుడు రాహుల్ గాంధీ : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19): దేశ భవిష్యత్‌కు దిక్సూచి చూపే నాయకుడు రాహుల్ గాంధీ అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల కేంద్రంలో జడ్పీటీసీ జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్యాగాల కుటుంబంలో పుట్టిన, కల్మషం లేకుండా పేద ప్రజల అభ్యున్నతికి పరితంపించే మనసున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు.తాత, నానమ్మ, తండ్రి దేశ ప్రధానులుగా దేశానికి విశేషమైన సేవలు అందించారని గుర్తు చేశారు. దేశం అభివృద్ధికై ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసుకున్న గొప్ప కుటుంబమన్నారు. పేదరిక నిర్మూలన ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో, ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టాలో ముందు చూపు ఉన్న దార్శనికుడు అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు బొక్క భూపాల్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ జగన్, సౌదపు వెంకటేష్ గౌడ్, ఎగ్గిడి జగదీష్, సబావత్ గణేష్ నాయక్, సాయిలు, మంద సాయిలు, ఆనేగౌని పాండుగౌడ్, వరికుప్పల బాబు, అండెకార్ కుమార్, నర్సింహ, మొయినుద్దీన్, యుగందర్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఏకుల మహేందర్, మల్లేష్ యాదవ్, గాదె కుమార్, మల్లేష్, నర్సింహ,పెరుమల్ల శేఖర్, బాల్‌రామ్, జ్ఞానేశ్వర్ చారీ, రూప్లానాయక్, దేవేందర్ గౌడ్, పాల్గొన్నారు.

# నల్లజెర్వుకు రెగ్యులర్ పంచాయతి కార్యదర్శిని కేటాయించాలి

★ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 19): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామపంచాయతికి రెగ్యులర్ గ్రామ కార్యదర్శి లేక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కార్యదర్శి సెలవుపై వెళ్ళడంతో ఆయన స్థానంలో మాడ్గుల కార్యదర్శి జంగయ్యకు అధనపు బాధ్యతలు కేటాయించినప్పటికి పెద్ద గ్రామపంచాయతి అయిన మాడ్గులతో పాటు నల్లజెర్వు గ్రామపంచాయతిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం మొదలు స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు నవీన్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం గ్రామస్థులతో కలిసి నల్లజెర్వు గ్రామపంచాయతికి రెగ్యులర్ గ్రామ కార్యదర్శిని కేటాయించాలని కోరుతూ మాడ్గుల మండల పరిషత్ అభివృద్ధి అధికారిణికి ఆయన విపతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడంలో గ్రామ కార్యదర్శులదే కీలకపాత్ర అని, అధికారులు తక్షణమే స్పందించి నల్లజెర్వు గ్రామపంచాయతికి ఇంచార్జ్ కాకుండ



రెగ్యులర్ కార్యదర్శిని కేటాయించాలని కోరారు. ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసినవారిలో నవీన్‌గౌడ్‌తో పాటు గ్రామస్థులు కట్ట లక్ష్మయ్య, కృష్ణయ్య, బోదాసు శ్రీశైలం, జంగయ్య తదితరులు ఉన్నారు.

# పేద పిల్లలను విద్యకు దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19): దేశ భవిష్యత్తుతో విద్యార్థుల జీవితాలతో ప్రధాని నరేంద్ర మోడీ ఆటలాడుతున్నాడనిజల్ పల్లి మున్సిపాలిటి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ విమర్శించారు.బుధవారం ఎర్రకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా తొ మాట్లాడుతూ.పేదలకు విద్యను దూరం చేసేందుకే భారతీయజనతా పార్టీ పలు రకాల కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ జరిపించి నీట్ అవకతవకల బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పేపర్ లీక్ పై ప్రధాని మోడీప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేసి నీట్ నిర్వహణను రాష్ట్రాలకుఅప్పగించాలని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.గుజరాత్, ఉత్తరప్రదేశ్, హర్యానా, తదితర భారతీయ జనతా పార్టీ పాలిత ప్రాంతాలలోనేఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. వీటిపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ సర్కారు కానీ చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాచేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ వ్యవహారం పై ప్రధాని మౌనం విడాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధర్మంగా వ్యవహరిస్తున్నారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి హేతుబద్ధత లేదని దాన్ని బోర్డులో ఎవరున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ లో బిజెపి చేసిన కుట్రతో లక్షలాది మంది విద్యార్థులు తమ జీవితాలను నష్టపోయారని, విద్యారంగం పట్ల మొదటి నుంచి నిర్లక్ష్యంగా ఉంటున్న భారతీయ జనతా పార్టీ విద్యను కాషాయీకరణ వైపు తిప్పాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు.

# రోడ్ల మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 19)ః రోడ్ల మరమ్మత్తులు చేసి ప్రజల ఇబ్బదులు తొలగించాలని సీతారాం దూళపాళి అన్నారు. మనికొండ మున్సిపల్‌లోని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని ఎత్తైన భవనాలు, ఐటి రంగం అభివృద్ధి చెందడంతో జనాబా కూడా విపరీతంగా పెరిగి రోడ్లు గుంతలుగా ఏర్పాడ్డాయని మణికొండ, పుప్పాలగూడా, నెక్నాంపూర్ గ్రామ పరిసర ప్రాంతాలలో రోడ్డు వెడల్పు చేయాలని, చేయనందు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, ఉపాధ్యాక్షులు అందెలక్ష్మణ్‌రావు సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డి.ఈ ని పిలిచి రొడ్లలో ఉన్న గుంతలను వెంటనే మరమ్మత్తులు చే యించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మోహమ్మద్, కార్యదర్శి ఉపేంద్రనాధ్ రెడ్డి, కోశాధికారి దిలీప్‌కక్కడ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) ఃకాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి కేక్‌కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని, ఇండియా కూటమి 235 సీట్లు వచ్చాయని తెలిపారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రచార కమిటీ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం ఛైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, బాలయ్య, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మీర్జగూడ మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్, నాయకులు మాణిక్యం తదితరులు ఉన్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందించాలి

**జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని జల్ పల్లి మునిసిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పడంతో సంతోషపడ్డ రైతులు ఆగస్టు నెలలో రెండు లక్షల రుణమాఫీ అయిపోతుందని ఎదురుచూస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేక కొర్రీలు పెడుతున్నదని, పాసు పుస్తకాలు రేషన్ కార్డు కలిగి ఉన్నా రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. ఎన్నికలకు ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ఎందుకు హామీ ఇచ్చారని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని లేదంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.

# జాతీయ పాఠ్య ప్రణాళికపై నైపుణ్యం పెంపొందించుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 19)ః పూర్వ ప్రాథమిక విద్య జాతీయ పాఠ్య ప్రణాళిక పై అంగన్వాడీ టీచర్లు నైపుణ్యతను సాధించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య (3 నుంచి 6 సంవత్స రాల) పిల్లలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ తరగతులను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ... పూర్వ ప్రాథమిక సంరక్షణ విద్యకు సంబంధించిన నూతన జాతీయ పాఠ్య ప్రణాళిక ఆదేశాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికల లో మార్పులు జరిగాయని, అంగన్వాడీ టీచర్లు అందులో నైపుణ్యం సాధించి,



పిల్లలకు కచ్చితమైన విద్యను అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ఆదర్శవంతమైన పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మార్చాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు జిల్లాలోని 742 అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు ఈ నెల 19 నుండి 29 వరకు మూడు రోజులపాటు, 21 బ్యాచ్‌లుగా శిక్షణ ఇవ్వనున్నారు. సమావేశంలో సి.డి.పి.వోలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 19)ః నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి వినియోగించాలని మండల వైద్యాధికారి మాధురి కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి నుంచి ఈ నెల 27 వరకు అంగన్వాడి నుండి ప్రభుత్వ పాఠశాల, బడి బయట ఉన్న 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ, ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుందని చెప్పారు. ఆల్బెండజోల్ మాత్ర వేయడం ద్వారా పిల్లల్లో చదువుపట్ల చురుకుదనంతో పాటు ఏకాగ్రత పెరడం, బుద్ధిమాంధ్యం తగ్గడం, శరీరంలోని నులిపురుగులు చనిపోయి పిల్లలు రక్తహీనత నుండి బయటపడటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రత్నలత, స్వరూపరాణి, యాదమ్మ, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటయ్య, అంజు ఏఎన్ఎం రత్నమ్మ, వెంకటమ్మ, సుజాత, జంగమ్మ, మంగమ్మ, భారతమ్మ, జ్యోతి, సుజాత, గౌరీ, శ్రీలత, చంద్రకళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వైద్య సిబ్బంది

# బహిరంగ వేలంలో రాష్ట్ర స్థాయిలోనే
# రికార్డు సాధించిన తాండూరు మున్సిపాల్టీ

● చికెన్, మటన్ వ్యర్థ పదార్థాల
స్వీకరణకు భారీ స్పందన ● వేలంలో 30 లక్షల 65 వేలు
పాటపాడి దక్కించుకున్న కొడంగల్ వాసి

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 19)ః వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాల్టీలో వేసిన ఒక వేలంకు భారీ స్పందన లభించింది. ఈ వేలంలో రాష్ట్ర స్థాయిలోనే తాండూరు మున్సిపాల్టీ రికార్డ్ సాధించింది. తాండూరు మున్సిపాల్టీ లో చికెన్, మటన్ వ్యర్థ పదార్థాల సేకరణకు మున్సిపాల్టీ వారు ఇటీవలనే బహిరంగ వేలం వేశారు. బుధవారం నాడు నిర్వహించిన బహిరంగ వేలంకు భారీ స్పందన వచ్చింది. ఈ వేలంలో ఐదు మంది పాల్గొనగా కొడంగల్ కు చెందిన రఫీ అనే వ్యాపారి ముప్పై లక్షల ఇరవై ఐదు వేలకు వేలం పాడి దక్కించుకున్నారు. ఇలాంటి బహిరంగ వేలంలో ఇంత మొత్తం ఆదాయం రావడం తాండూరు మున్సిపాల్టీకి మొదటిసారి. రాష్ట్ర స్థాయిలోనే రికార్డ్ సాధించిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి మాట్లాడుతూ వేలంకు మంచి స్పందన రావడం అభినందనీయమని ఆయన అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల సూచనలు, సలహాల మేరకు ఈ వేలం నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఒక లక్ష కన్న తక్కువ జనాభా ఉన్న పట్టణాలల్లో రాష్ట్రంలోనే మొదటి సారిగా ఈ వేలంకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరిందని కమిషనర్ వెల్లడించారు. అందరి సహాయసహకరాలతో తాండూరు మున్సిపాల్టీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు.




తాండూరు మున్సిపాల్టీ దృశ్యం.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 19): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవసరపడే స్టేషనరీతో రావాలి

## జిల్లా కలెక్టర్‌ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 19)ః బొకేలు శాలువలతో కాకుండా పెన్నుల పుస్తకాలతో కలవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కోరారు. వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... నన్ను మర్యాద పూర్వకంగా కలవడానికి విచ్చేయుచున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర స్టేషనరీతో రావాలని ఆయన కోరారు. అందరూ పేద విద్యార్థులకు సహాయం చేసినట్లు ఉంటుందని వీటిని అనుసరించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే...

● ప్రభుత్వం నిరుపేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది
● ఎంపీపీ అనిత రవి గౌడ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 19)ః విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ సంఘం అనిత రవి గౌడ్ సూచించారు. గురువారం తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి గేటు సమీపంలో వెలిసిన తెలంగాణ మోడల్ హై స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎంపీపీ అనిత రవి గౌడ్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్య ను అందించేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థు లు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచిం చారు. పాఠశాలకు కావలసిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మాడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ గౌడ్, నరసింహులు, సంగం కళ్యాణ్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతారం తండాలో విద్యార్థులకు
# పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ

## ఎంపీడీవో విశ్వప్రసాద్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 19)ః
బడిబాట కార్యక్రమం చివరి రోజు ఎంపీడీవో విశ్వప్రసాద్ తాండూరు మండల పరిధిలోని అంతారం తండా ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ తో పాటు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను బడిడు పిల్లలను పాఠశాలకు పంపించాలని ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపించాలని సూచించారు నేటి బాలలే రేపటి పౌరులు టీచర్ల చేతిలోనే ఉంటుందని గుర్తు చేశారు మీరు పేద కుటుంబాలలో పిల్లలను చదివించడం భారంగా ఉన్న సందర్భంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్ సింగ్, ఉపాధ్యాయులునరసింహులు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మైసిగండి ఆశ్రమపాఠశాలలో సికిల్‌సెల్ అనీమియాపై అవగాహన

**★ముఖ్య అతిథులుగా హాజరైన జి.టి.డబ్ల్యూ.ఎ.ఎస్ జాయింట్ డైరెక్టర్ స్వాముజ్వాల, రంగారెడ్డి డిటిడిఓ రామేశ్వరీదేవి, కడ్తాల్ జడ్‌పిటిసి దశరథ్ నాయక్, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 19): కడ్తాల్ మండలం మైసిగండి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సికిల్ సెల్ అనిమీయాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల ఏటిడిఓ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అవగాహన కార్యక్రమానికి జి.టి.డబ్లు.ఎ.ఎస్ జాయింట్ డైరెక్టర్ స్వాముజ్వాల, రంగారెడ్డి డిటిడిఓ రామేశ్వరీదేవి, కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రంగారెడ్డి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వ్యాధికి సంబంధించిన లక్షణాలు, జన్యుపరంగా వచ్చి అనేక రోగాలకు దారితీస్తుందని తెలిపారు. అదేవిధంగా రక్తంలోని హిమోగ్లోబిన్ శాతాన్ని తగ్గిస్తుందని ఈ రోగాన్ని కట్టడి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండ వ్యాయామాలు చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు, యువతీ, యువకులు మధ్యపానం, ధూపానానికి దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస కాకూడదని వివరించారు. ప్రజలంతా జాగ్రత్తలు పాటించి ఈ వ్యాధిని దరిదాపుల్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో 2047 సంవత్సరానికి భారతదేశం ఈ వ్యాధి నుండి బయట పడడానికి ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, హెల్త్ ఆఫీసర్స్‌కు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్లువి పద్మ, డి.ఎం. అండ్ హెచ్‌ఓ డాక్టర్ గీత, హెచ్‌ఎం వి బాలరాజు, కృష్ణయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, హెల్త్ ఆఫీసర్, ఏఎన్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి

**–ఎన్‌హెచ్‌ఏఐ రిజీనల్ మేనేజర్‌ను కలిసిన సత్యానారాయణరెడ్డి**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) ఃఅప్పా జంక్షన్–మన్నెగూడ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పొలూష్యన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి బుధవారం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) రిజీనల్ మేనేజర్ నాగేశ్వర్‌రావును కలిసి సమస్యను విన్నవించారు. నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు గత 5ఏళ్ల క్రితమే మంజూరైనప్పటికి నేటి వరకు ఎలాంటి పనులు మొదలు పెట్టలేదన్నారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ప్రయాణించే ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎన్నో అవస్థాలు పడుతున్నారని, రెండు, మూడు రోజులకు ప్రమాదాలు జరిగి అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. దీనిపై ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ నాగేశ్వర్‌రావు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## బీజేఎంసీలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్, రాధానగర్ కాలనీలలో మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలపై అధికారులు, కాలనీవాసులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా మంచినీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి

- యాచారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా
- ఎంపీడీవో మరియు ఏపీవోకు వినతి పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 19): ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో ఉన్న కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం అనంతరం ఈ కార్యక్రమ లో భాగంగా ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి ఏపీవో లింగయ్యకు ఉపాధి కూలీల సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం గత రెండు నెలలుగా పని చేస్తున్న కూలీలకు డబ్బులు ఇవ్వకపోవడం ఆయన తప్పు పట్టారు. మండలంలోని ఉపాధి హామీ కూలీలతో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలో వర్షాలు కురువక కరువుతో కూలీలు అల్లాడిపోతుంటే... పట్టించుకుని ప్రభుత్వాలు కరువు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చేసిన పనులకి ఉపాధి హామీ డబ్బులు చెల్లించకపోవడం ఈజీ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి బ్రహ్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బెల్లి ఇందిరమ్మ, పి జంగయ్య ,సా యులు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని

**★మండల పరిషత్ అభివృద్ది అధికారి సరిత**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అమలులోని గృహజ్యోతి, మహలక్ష్మి పథకాలు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి.సరిత బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 6 గ్యారంటీలలో గృహజ్యోతి 200 యూనీట్ల లోపు ఉచిత కరెంట్, మహాలక్ష్మి 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలలో వివిధ కారణాలతో లబ్దిపొందని లబ్దిదారులు కరెంట్ బిల్లు, గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. మీ ఫోన్ వెంట తీసుకరావాలని మీరు ఇచ్చిన ఫోన్ నంబర్‌కు ఓటీపీ వస్తుందని, ఓటీపీతో డేటాను ఎడిట్ చేసుకోవాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

## రేపు ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19): మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తాహసీల్దార్ కె.గోపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రం మండల పరిషత్ సమావేశ మందిరంలో 102 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శంషాబాద్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 19) : కాంగ్రేస్ అధినాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శంషాబాద్‌లో కాంగ్రేస్ పార్టీ శ్రేణులు ఘణంగా నిర్వహించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధి అంబేత్కర్ చౌరస్తాలో కాంగ్రేస్ పార్టీ పట్టణ, గ్రామీణ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్, సంజయ్ యాదవ్‌ల ఆద్వర్యంలో కేక్ కోసి రాహుల్ గాందీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశానికి భావి భారత ప్రధాని రాహల్ గాందేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రేస్ ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, డీసీసీ అధికార ప్రతినిధి సులోచన, కౌన్సిలర్లు, కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కి ఘనస్వాగతం పలికిన బుక్క వేణుగోపాల్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 19) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీక రించి మొదటి సారి తెలంగాణకు విచ్చేసిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కి ఏర్పోర్టులో పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. ఈ కార్య క్రమంలో రాజేం ద్రనగర్ నియోజక వర్గం బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలగించిన చిరు వ్యాపారులకే దుకాణాలివ్వాలి

## ఎంపిపి. బట్టు లలితరమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లలిత

మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్19)మర్పల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ అధికారులు చిరువ్యాపారస్తుల దుకాణం షెడ్లను తొలగించి చిరు వ్యాపరస్తుల పొట్టలు కొట్టడంవిచారకరమని తొలగించిన చిరువ్యాపారులకే దుకాణాలను మొదటి ప్రాధాన్యతగాగుర్తించి దుకాణాలను కేటాయించాలనీ ఇవ్వాలనీ ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్యసమావేశంలో తీర్మాణం చేయడం జరిగింది.మర్పల్లి మండల కేంధ్రంలో ఎంపిపిబట్టులలితరమేశ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంజరిగింది. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ పేదల పొట్టలు కొట్టడం సరైన పద్ధతికాదనీ చిరువ్యాపారస్తులకు వెంటనే ఆర్టీసీ అధికారులు దుకాణా సమూదాయాన్ని ఏర్పాటు చేయాలనీ తెలిపారు.వర్షకాలంలో అంటురోగాలు రాకుండా వైద్యఅధికారులు ముందు జాగ్రతలు తీసుకోవాలనీ వారు సూచించారు. జడ్పీటీసి మధూకర్,వైస్ ఎంపిపి మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ వర్షాకాలంల లోఇనుపస్థంధాలవలన విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందనీ వాటిని వెంటనే తొలగించాలనీ వారు విద్యుత్ అధికారులకు తెలిపారు.ఎంఇఓ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభూత్వ పాఠశాలలో మరగుదొడ్లు, చిన్న మరమత్తులు చేయడం జరిగిందనీ నాణ్యమైన విద్య అర్హతగల ఉపాద్యాయులుప్రభూత్వ పాఠశాలలలోనే ఉంటారనీ,ఈ విద్యా సంవత్సరం ప్రబుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చాయనీ ఆయన తెలిపారు.ఈకార్యకర్మంలో ఎంపిడిఓ రాజమల్లయ్య, సూపర్‌డెంట్ కృష్నారావు, ఎంఇఓ సుశీల్కుమార్,సోయెల్‌షరీఫ్,వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# విద్యార్ధులలో నైపుణ్యాత, ఉపాధి అవకాశాలు పెంపోందించడానికి

# గ్రేడియస్ టెక్నాలజీస్ సంస్ధతో కెపిఆర్ఐటి కళాశాల ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 19) : విద్యార్ధులకు అన్ని రంగాలలో నైపుణ్యత పెంపోందించే విధంగా యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని కెపిఆర్ఐటి డైరెక్టర్ కొమ్మూరి దివ్యశ్రీ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ స్వయంప్రతిపత్త కళాశాలలో విద్యార్ధులకు నైపుణ్యతా అభివృద్ధి, ఉపాధి అవకాశాలకు గ్రేడియస్ టెక్నాలజీ సంస్ధతో బుధవారం ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్ధులు నైపుణ్యత ఉన్నప్పుడే మెరుగైన ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రతి విద్యార్ధులకు మరింత నైపుణ్యతను పెంపోందించే విధంగా దాని ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోడానికి గ్రేడియస్ సంస్ధతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం చేసుకోవడం ఆనందించాల్సిన విషయమని, విద్యార్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రేడియస్ సంస్ధ వ్యవస్థాపకుడు మధుసుదన్ మాట్లాడుతూ భారతీయ సాఫ్ట్‌వేర్ రంగంలో డిమాండ్,




సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ కొమ్మూరి దివ్యశ్రీ.

లభ్యతల మధ్య అసమానతను తగ్గించే లక్ష్యంతో సంస్ధను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్ధులలో ఉన్న ప్రతిభను గుర్తించి మరింత మెరుగు పర్చి మార్గనిర్ధేశం చేయడం జరుగుతుందని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి కావాల్సిన నైపుణ్యత పెంపోందించే విధంగా సంస్ధ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, డీన్ ప్రోఫెసర్ సోహిని రాయ్, అధ్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.




# దత్త గ్రామంలో యూరియా పంపిణీ

## సైబేజ్ ఆశా కంపెనీ ఎగ్జిక్యూటివ్ సురేష్



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 19)ః

సైబేజ్ ఆశా సాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు 390 బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు సైబేజ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ సురేష్ తెలిపారు మండల పరిధిలోని దేవనోని గూడ గ్రామంలో మాజీ సర్పంచ్ బుచ్చన్న గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న నారాయణల ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు సకాలంలో పంటలు పండించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుసీతారాం రెడ్డి, గ్రామ కమిటీ ఉపాఅధ్యక్షులు వెంకటయ్య,కోశాధికారి విశ్వనాథం, అంజయ్య, నర్సింహులు, పెద్ద నారాయణ. పాండు,భాస్కర్ గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలేబుల్ స్కీంకు ధరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 19)ః వికారాబాద్ జిల్లాలో చదువుకొనుచున్న యస్.సి. విద్యార్థినీ/విద్యార్ధుల కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ/ విద్యార్ధుల నుండి రెండవ దఫా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5వ తరగతి లో (రెసిడెన్షియల్) (91) సీట్లకు గానూ మొదటి విడతలో (23) సీట్లు భర్తీ అయిన తర్వాత మిగిలియున్న (68) సీట్లకు ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు అర్హులైన యస్.సి. విద్యార్థినీ / విద్యార్థులు జూన్ 26 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృధి అధికారి కార్యాలయము, రూమ్ నెంబర్. (ఈ-10), ఒకటవ అంతస్తు, న్యూ కలెక్టర్ కాంప్లెక్స్, కార్యాలయము నందు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ సదవ కాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటన తెలిపారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా..

## కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్



మరమత్తులు చేయిస్తున్న కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19)ః

బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్లోని పలు కాలనీల్లో పర్యటించి డ్రైనేజ్, వాటర్ పైప్ లైన్ మరమ్మత్తులను పరిశీలించారు.

అనంతరం వారు మాట్లాడుతూ కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు వెలుగొండయ్య, సూర్యప్రకాష్ రెడ్డి, కృష్ణమాచారి, బాలాజీ హిల్స్ ఫేస్-3 కాలని అధ్యక్షులు నాగరాజా కుమార్, నాయకులు వేణుమాధవ్, రాఘువేంద్ర, నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్ అఖిల్, వాటర్ లైన్మెన్ మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూరులో జరగనున్న వివిధ ప్రోగ్రామ్స్‌లల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

## పలు అభివృద్ధి పనులకు శంకుస్ధాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ఎమ్మెల్యే



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 19)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేడు బుదవారం నాడు తాండూరు సెగ్మెంట్ లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా చెక్‌ల పంపిణీ తోపాటు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేయనున్నారు. ముందుగా యాలల మండలంకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారకు చెక్ లను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేస్తారు.తాండూరు టౌన్ లో రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన జూనియర్ కళాశాల అదనపు గదులను ప్రారంభిస్తారు. టౌన్ లోనీ ఎన్టీర్ కాలనీలో అంగన్ వాడి మరియు డాక్ర భవనంను ప్రారంభిస్తారు.తర్వాత పెద్దదేముల్ మండలము లోనీ గొట్లపల్లీ లో గల మోడల్ స్కూల్ లో సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపన మండల కేంద్రము లో గల జడ్పి పాటశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన అదే మండలంలోని మారే పల్లీ లోని కెజీబీవీ పాటశాలలో సైన్స్ ల్యాబ్.అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెరుగైన విద్యుత్ సరఫరకు కృషి

## - విద్యుత్ శాఖ సిజిఎం సాయిబాబా



ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన సిజిఎం సాయిబాబా.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 19) : మెరుగైన విద్యుత్ సరఫరకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సిజిఎం సాయి బాబా అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పోచారం సబ్‌స్టేషన్‌లో దాదాపు కోటికిపైగా నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం సబ్‌స్టేషన్‌లో ఇప్పటికే 5 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికి దానికి నాలుగు ఫీడర్లతో లోడ్ పడుతుండడంతో రెండు ఫీడర్లకు 5 ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనితో ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫర సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏస్ఈ రాముడు, డిఈ వెంకటేశ్వర్లు, డిఈటి సూర్యనారాయణ, ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ ప్రదీప్ కుమార్, హబ్సిగూడ ఎంఆర్‌టి, ప్రొటెక్షన్ టీం పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 19): కొడంగల్ నియోజకవరగ అభివృద్ధి కోసం కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్ధేశించిన పనులకు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్ల విస్తరణకు సంబంధించి పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల ఇంజనీయర్‌లు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. వివిధ కళాశాలల నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టాలని, భూ సేకరణ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కొడంగల్‌లో నిర్మించే అతిథి గృహనికి సంబంధించి నమూనాను రూపోందించి టెండర్‌లకు పిలవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహజ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పని చేయాలన్నారు. మిషన్ భగీరథ ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్‌ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. కడా కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా, అదే విధంగా వసతి గృహల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించా లని తాండూర్ ఆర్‌డీవోకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, తాండూర్ ఆర్‌డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ ( జూన్ 19): ఆలిండియా కాంగ్రెస్‌కమిటి నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్థానిక శ్రీశైలం– హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన రాహుల్‌గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశ ప్రజలను ఏకం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర చేపట్టి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప నేత రాహుల్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండ జహంగీర్‌బాబా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్‌నాయకులు జవహర్‌లాల్‌నాయక్, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, వెంకటేష్, సత్యంయాదవ్, హన్మనాయక్, రామకృష్ణ, బుచ్చయ్య, పర్వతాలు, యాదయ్య, శ్రీను, క్యామ రాజేష్, శేఖర్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, శాబ్బుద్దిన్, భానుకిరణ్, ఇమ్రాన్‌బాబా, రామకృష్ణ, తులసిరామ్, భరత్‌యాదవ్, రమేష్,, రాజు నాయక్, రాజు, మహేష్, నరేష్, శ్రీశైలం, లక్ష్మణ్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బైకుల దొంగతనాలకు పాల్పడిన పలువురు దొంగలు అరెస్ట్, రిమాండ్

- చోరీ చేసిన ఆరు బైకులు స్వాధీనం
- పోలీసులకు అడ్డంగా దొరికిన దొంగలు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 19): జల్సా లకు అలవాటు పడి బైకుల దొంగతనాలకు పాల్పడిన పలువురు దొంగలను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు.దొంగలు వినూత్న రీతిలో బైకులను టార్గెట్ చేసి చోరీలు చేస్తూ చివరకు కటకటాలపాలయ్యారు.తాండూరు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పూర్తి వివరాలను స్థానిక డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణంలోని గ్రీన్ సిటీ కాలనీ కి చెందిన వంశీకృష్ణ గౌడ్,తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన జశ్వంత్ తోపాటు మరో ఇద్దరు మైనర్ లు జల్సా లకు అలవాటు పడి చోరీలు చేయడానికి శ్రీకారం చుట్టారు. ఇరవై రోజుల క్రితం హైదరాబాద్ నగరంలోని ధీలుసుఖ్ నగర్ లో రెండు పల్సర్ బైకులు,తర్వాత యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా వద్ద ఒక బైకు, మిత్ర నగర్ లో మరో బైక్,వికారాబాద్ లో ఒక బైక్ చోరీ చేశారు.ఈ బైకులను తమతమ ఇళ్ల వద్ద ఉంచుకున్నారు.మూడు రోజుల క్రితం తాండూరు పట్టణం ఇందిరా చౌక్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా బంటారం మండలం కలకోడా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ క్రమంలో విల్లియమూన్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వంశీకృష్ణ గౌడ్,జశ్వంత్ లకు బైక్ కాగితాలు అడగగా వారు చూయించలేక పోయారు. దింతో వారిపై అనుమానం వచ్చి టౌన్ ఎస్.ఐ కాశినాథ్ తనదైన శైలిలో వివరాలు రాబట్టగా ఐదు బైకులను దొంగలించినట్లు వారు ఒప్పుకున్నారు.దొంతో ఇద్దరు నిందితులను రిమాండ్ చేసి, మరో ఇద్దరు మైనర్‌లను జువైనల్ హోమ్‌కు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ.

తరలించినట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎప్పుడైనా చట్టానికి దొరకవలసిందే అని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో తాండూరు సిఐ సంతోష్ కుమార్,ఎస్.ఐ కాశినాథ్, రాములు తోపాటు హెడ్ కానిస్టేబుల్‌లు రామకృష్ణ, అంజద్, కానిస్టేబుల్స్ శివకుమార్,సాయప్ప,షబీర్‌లు ఉన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన కోటపల్లి నాయకులు



కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన జిన్నారం ఎంపీటీసీ బందయ్య

కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19): మారుమూల ప్రాంతాలలో అట్టడుగున ఉన్న బిజెపిని యువ గళంతో ఏకతాటిపై నిలబడి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికి వివరిస్తూ అఖండ విజయంతో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవడం జరిగిందని కోటపల్లి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీగా గెలిచే మొదటిసారిగా వికారాబాద్ వచ్చిన కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కొండ బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సన్మాన సభలో జిన్నారం ఎంపిటిసి బందయ్య, యువ నాయకులు పతంగిపాండు, తలారి రాజు,నరసింహులు, సాయి,శీను,వంశీ తదితరులు పాల్గొని సన్మానించారు.



ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు రాజు

# వసతి గృహంలో విద్యార్థుల అవస్థలు

- పెచ్చులు ఊడుతున్న స్లాబ్
- వసతి గృహంలో నీటి సమస్య



వసతి గృహాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) :చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో సమస్యల వలయంతో విద్యార్థులు అవస్థలు పడుతు న్నారని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాలుర వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయని, వర్షకాలం కావడంతో పెచ్చులు తమపై ఎక్కడపడుతాయేనని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వసతి గృహంలో బోరు పనిచేయకపోవడంతో నీటి సమస్యతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు హస్టల్ భవనాన్ని సందర్శించి నూతన భవనం మంజూరు చేయాలని లేద మరమ్మత్తులు చేయించి విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలన్నారు. నీటి సమస్య పరిష్కారం చేసే విధంగా చోరవ చూపాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కుక్కల దాడితో జింక బలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 19) : శంషాబాద్ మండల పరిధిలోని పాల్మాకుల్ గ్రామం పంటపొలాలో కిలో మీటరు దూరం నుండి ఊర కుక్కలు ఒక జింకను తరుముకుంటు వచ్చి జింకపై దాడి చేయడంతో జింక భయాందోళనకు గురై మరణించిందని స్థానిక పంటపొలాల్లో పనిచేస్తున్న వారు తెలిపారు. గతంలో ఇక్కడ పక్క గ్రామంలో కుక్కల దాడితో ఒక జింక మరనించిందని వారుతెలిపారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారమివ్వగా అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని జింకను పరిశీలించారు. ఈ జింక ఎక్కడి నుండి వచ్చిందిఅని ఎక్కడికి వెళుతుందనే పరిశీలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కుక్కల నియంత్రనకు తక్షనమే చర్యలు తీసుకోవాలి లేదంటే కుక్కలు మనిషులపై కూడా దాడి చేస్తాయని స్తానికులు అంటున్నారు.

# కేంద్ర హెూం మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 19) : బండి సంజయ్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా శామీర్‌పేట మండలానికి విచ్చేసిన సం దర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం సాయంత్రం హైదారాబాద్ నుంచి కరీంనగర్ కు కాన్వాయ్ గా వెళ్తూ మార్గమధ్యంలో శామీర్ పేట మండలం మురహరిపల్లి చౌరసా లోని బృందావన్ గ్రాండ్ హెూటల్ వద్ద మంత్రి బండి సంజయ్ కాసేపు ఆగారు. అక్కడ బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు పటోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు మంత్రి బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలనిచ్చి ఘనంగా సన్మానిం చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు కైర యాదగిరి, పార్టీ నాయకులు వంగరి హృ దయుమార్, బుద్ది శ్రీనివాస్, పవన్ గౌడ్, మైసయ్య, శివ, సాయిగౌడ్, పార్టీ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి బండి సంజయ్‌కు భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.

# ఘనంగా కాళికాదేవి బోనాల పండుగ వేడుకలు



బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 19)ః
చౌడపూర్ మండల పరిధిలోని భక్త వెంకటాపూర్ గ్రామంలో కాళికాదేవి అమ్మవారి బోనాల పండుగ వేడుకలు గ్రామస్తులు భక్తి శ్రద్ధతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ సంవత్సరం అంతా మంచి చేకూరాలని అమ్మవారికి బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, గ్రామ పెద్దలు కిషన్ నాయక్, పులి రాములు, జంగయ్య, ఫిజికల్ డైరెక్టర్ గాంగ్య నాయక్, మాజీ సర్పంచ్ అనిత శివ పవర్, జే. వెంకట్, ఉద్యోగ నాయకులు రాము, రవి, భీమయ్య, కండక్టర్ చందర్, హరినాథ్, వెంకట్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఇప్పటివరకు అమలు కాలేదు..

**● గోనె హనుమంత రెడ్డి ● ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 19) : పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఇప్పటివరకు అమలు కాకపోవడం గమనార్హం అని గోనె హనుమంత రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బుదవారం మీడియాకు విన్నవించారు. ఆయన మాట్లడుతూ... నిన్నటి రోజున కేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు విడుదల చేసిన పీఎం కిసాన్ నిధి పథకం గురించి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకము ద్వారా రైతుల ఖాతాలో సంవత్సరానికి రూ.6000/- చొప్పున కేంద్ర ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని తెలిపినప్పటికీ ఇప్పటివరకు జరగలేదన్నారు. 01-02-2019 రోజున ప్రారంభించిన పథకంలో చాలామంది చిన్న సన్నకారు రైతులు నమోదు చేసుకోలేకపోయారు. అదేవిధంగా వారసత్వంగా పొందిన భూమి హక్కులు, కొనుగోలు చేసిన చిన్న కారు రైతులు ఎవరైతే పట్టాదారు పాసుబుక్కులు పొంది ఉన్నారో వారికి పిఎం కిసాన్ నిధిలో భాగంగా ఎలాంటి లబ్ధి పొందలేకపో తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం కొత్తవారికి అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరం, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి రూ.500/- రూపాయల మద్దతు ధరకు అదనంగా కేంద్ర ప్రభుత్వం కూడా రూ.500/- రూపాయలు మద్దతు ధర రైతులకు నేరుగా చెల్లించాలి కావున కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా ప్రాతినిధ్యం ఉన్నది, వారు చొరవ తీసుకొని పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో చేరుటకు వేల సంఖ్యలో ఎదురు చూస్తున్న రైతు సోదరులకు అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఘట్కేసర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 19):ఘట్కేసర్ లో కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంటు సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్లుకడపోల్ల మల్లేష్, కూతాడి రవీందర్, మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ బాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, మీసాల సుధాకర్ రావ్,వైస్ ప్రెసిడెంట్ నాగరాజు ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ మహిళా కార్యదర్శి సగ్గు అనిత,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తూరి నర్సింగ్ రావ్, సగ్గు శ్రీనివాస్, రాజరత్నం, సీరాజ్,బొక్క సత్తి రెడ్డి,మేకల సునీల్ కుమార్‌నాయకులు మెరుగు నరేష్ గౌడ్,కడపోల్ల సుధాకర్ ,బాబురావు, జగదీష్, ఫయ్యూం,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 19): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జులై 7న జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు మల్కప్ప కోరారు. బుధవారం ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొడంగల్‌లో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే నెల 7న ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని అన్నీ మండలాలు, గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.అంజి, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ, కొడంగల్ మండల ఎమ్మార్పీస్ అధ్యక్షుడు డి.అశోక్, దౌల్తాబాద్ మండల ఇంచార్జ్ నరేందర్, ఉపాధ్యక్షుడు సిద్దు, ఎంఎస్ఎఫ్ నాయకులు వెంకట్, ఎన్.బాలు, శ్రీనివాస్, సురేశ్, బొంరాస్‌పేట్ మండల ఎంఎస్ఎఫ్ నాయకులు నసీర్, మహేశ్, రాములు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఉత్సాహంగా నిర్వహించిన యువ క్రీడోత్సవాలు



కీసర,మేజర్ న్యూస్(జూన్,19): ఎంతో ఉత్సాహంతో యువ క్రీడోత్సవం (అథ్లెటిక్ క్రీడా) పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కీసర, బోయిన్పల్లి, బోడుప్పల్, తిరుమలగిరి, అక్షరమాగ్దేవి,గండిపేట, సరూర్ నగర్, పల్లవి గ్రూప్ స్కూల్స్ (%ూ+ూూ%) నుండి యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో లాంగ్ జంప్, 50 మీటర్లు నుండి 1500 మీటర్ల వరకు పరుగు పందెం, జవలిన్, డిస్క్ త్రో, షాట్ పుట్ మొదలైన ఆటల పోటీలు నిర్వహించారు.దీనిలో 450 విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ సుశీల్ కుమార్ ని ఆహ్వానించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్నా ప్రగడ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సుశీల్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత చన్నా ప్రగడ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వైష్ణవి,అకాడమిక్ ప్రైమరీ ఇన్చార్జ్ జయమణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శ్రీమతి మాళవిక, పల్లవి గ్రూప్ పి .టి లు మరియు విభాగ సభ్యులు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ... యువ అథ్లెటిక్స్ రాణించేందుకు కృషి చేయాలని వారి కలలను ఎప్పటికీ వదులుకోవద్దని ఆయన ప్రోత్సహించారు. పట్టుదల, క్రమశిక్షణ, శారీరకదృఢత్వం గురించి, ఆటల విలువలు ,జట్టు కృషి, విలువల గూర్చి తెలియ చెప్పారు. శ్రీలత చన్నా ప్రగడ మాట్లాడుతూ... ఆటల గొప్పతనాన్ని పిల్లలకి వివరిస్తూ, స్నేహపూర్వకంగా పోటీ పడాలని వివరించారు. డైరెక్టర్ సుశీల్ కుమార్ వచ్చిన 30 మంది పి.టి లకు మరియు పల్లవి సిబ్బందికి, వాలంటీర్లకు జెర్సీలు ఇచ్చారు. అథ్లెటిక్ లో గెలిచిన విద్యార్థులకు పథకాలను, ట్రోఫీలను బహుమతులు ప్రధానం చేశారు. పల్లవి గ్రూప్ అండ్ డి.పి.ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమరయ్య, పిజివోయస్ డైరెక్టర్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నందుకు క్రీడాకారులకు మరియు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.



# బదిలీ అయిన ఎస్పీ కోటిరెడ్డి సన్మానించిన ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్



ఎస్పిని సన్మానిస్తున్న పి. ఆనంద్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 19)ః వికారాబాద్ జిల్లా ఎస్పీగా చాలా కాలం శాంతి భద్రతలను పటిష్టంగా కాపాడి తన విధి నిర్వహణలో కమిట్మెంట్తో పనిచేసిన కోటి రెడ్డి ఇక్కడి నుంచి బదిలీ అయి మేడ్చల్ జిల్లా డీసీపీగా వెళుతున్న సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు వీడ్కోలు పలికారు. సైబరాబాద్ పరిధిలోనే డీసీపీగా పదవి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు.